నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

మంగళవారం 14 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 14, 2023
SIDDIPET
పేజీలు : 12
PAGES




కాంగ్రెస్, బీజేపీలకు ఢిల్లీలో అధిష్ఠానం ఉంటే, బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజలే అధిష్ఠానమని ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని 4, 16వ వార్డుల్లో సోమవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. గతంలో హుస్నాబాద్ పట్టణం ఎలా ఉండేది... ఇప్పుడెలా ఉందో ప్రజలు గమనించాలన్నారు. పట్టణానికి రెండు సార్లు జాతీయస్థాయి అవార్డులు వచ్చాయని గుర్తు చేశారు. పట్టణాన్ని నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఇక్కడ అభివృద్ధే జరగలేదని అసత్య ప్రచారాలు చేస్తున్న వారిని నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రజల ఆశీర్వాదంతో మూడోసారి అసెంబ్లీకి వెళ్తానని, అందుకు ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

*- హుస్నాబాద్, నవంబర్ 13*

# హ్యాట్రిక్ సీఎం కేసీఆరే

## మన ఎమ్మెల్యే సీఎం కావడం మన అదృష్టం

- కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మొద్దు
- అరవై ఏండ్ల పాలనలో కాంగ్రెస్, బీజేపీ చేసిందేమీలేదు
- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి
- తూప్రాన్ మండలంలో బైక్ ర్యాలీ, రోడ్ షో
- పాల్గొన్న నేతలు భూంరెడ్డి, ఎలక్షన్‌రెడ్డి

6

ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ చరిత్ర సృష్టించడం ఖాయమని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మడుపు భూంరెడ్డి, తెలంగాణ ఫుడ్ మాజీ చైర్మన్ గంగుమల్ల ఎలక్షన్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గజ్వేల్ బీఆర్ఎస్ అభ్యర్థి, సీఎం కేసీఆర్‌కు మద్దతుగా తూప్రాన్ మండలంలో సోమవారం బైక్ ర్యాలీ, రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మొద్దన్నారు. కులవృత్తులకు అండగా నిలిచిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమే అని పేర్కొన్నారు. అరవై ఏండ్లు పాలించిన బీజేపీ, కాంగ్రెస్‌లు రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు తెలంగాణలోనే అమలవుతున్నాయని గుర్తుచేశారు.

*– తూప్రాన్, నవంబర్ 13*



గుండ్రెడ్డిపల్లి రోడ్‌షోలో ప్రసంగిస్తున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



హుస్నాబాద్‌లో వృద్ధురాలిని ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

# బీఆర్ఎస్‌కు ప్రజలే అధిష్ఠానం

## కాంగ్రెస్, బీజేపీలకు ఢిల్లీ అధిష్ఠానం

3

- పదేండ్లలో హుస్నాబాద్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దా
- రెండు జాతీయ స్థాయి అవార్డులు సాధించాం..
- మళ్లీ గెలిపిస్తే నంబర్‌వన్‌గా నిలబెడతా
- ప్రజల ఆశీర్వదిస్తే మూడోసారి అసెంబ్లీకి వెళ్తా
- బీఆర్ఎస్ హుస్నాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- హుస్నాబాద్ పట్టణంలో ఎన్నికల ప్రచారం... ప్రజల నుంచి అనూహ్య స్పందన



సిద్దిపేట అర్బన్ మండలం నాంచార్‌పల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

# అభివృద్ధిలో సిద్దిపేట ఆదర్శం

2

- దేశంలోనే రికార్డు మెజార్టీ సాధిద్దాం
- సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి
- సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూర్, నాంచార్‌పల్లిలో ప్రచారం
- పెద్దఎత్తున హాజరైన నాయకులు, కార్యకర్తలు

# 9,48,669

## తుది ఓటరు జాబితా విడుదల

- జిల్లాలో మొత్తం ఓటర్ల సంఖ్య 9,48,669
- మహిళా ఓటర్లు 4,80,166, పురుష ఓటర్లు 4,68,422
- ఇతరులు 81 మంది

12





చేర్యాల మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న పల్లా అనురాగ్‌రెడ్డి

# కాంగ్రెస్‌ను నమ్మితే అధోగతే

- బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా కుమారుడు అనురాగ్‌రెడ్డి
- చేర్యాల 3,8వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం
- బ్రహ్మరథం పట్టిన ప్రజలు

9

కాంగ్రెస్‌ను నమ్మితే అధోగతి ఖాయమని బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కుమారుడు పల్లా అనురాగ్‌రెడ్డి అన్నారు. చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 3, 8వ వార్డుల్లో పల్లా రత్నాకర్‌రెడ్డితో కలిసి ఆయన సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

*– చేర్యాల, నవంబర్ 13*